**Surya, 8th June 2008**

# చిరుధాన్యాల సేద్యం వల్ల అనేక లాభాలు

బంజారాహిల్స్: చిరుధాన్యాల సేద్యంవల్ల రైతులకు అనేక లాభాలు కలుగుతాయని డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ పి.వి.సతీష్ అభిప్రాయపడ్డారు. జొన్న, సజ్జ వంటి చిరుధాన్యాలలో అనేక పోషక పదార్థాలున్నాయని ఆయన తెలిపారు. 'హైదరాబాద్ డిక్లరేషన్ ఆఫ్ మిలెట్స్' పేరిట గతవారం మినీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సు విశేషాలను ఆయన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చిరుధాన్యాల పంటలను ప్రోత్సహించడం లేదని అందుకే వాటిని పండించేవారు కరవవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పిడిఎస్ పథకంలో చిరుధాన్యాలకు కూడా స్థానం కల్పించి, మధ్యాహ్న భోజన పథకాల్లో కూడా చిరుధాన్యాల భోజనాన్ని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.